# ఆత్మకూరు పురపాలక పరిధిలో పుట్టగొడుగులా వెలుస్తున్న అక్రమ వెంచర్లు

**: రియల్ వ్యాపారం ముసుగులో ప్రజలకు మోసం**
**: ల్యాండ్ కన్వర్షన్ కర్నూలు అర్బన్ డౌలప్‌మెంట్ అథారిటి అధికారుల అనుమతులు ఎక్కడా**
**: ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న రియల్ఎస్టేట్ వ్యాపారులు**
**: ఒక ఫైల్ ముందుకు కదలాలంటే లక్షల ముడుపులు ఇవ్వాల్సిందే**



**ఆత్మకూరు, ఆగస్టు24, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా ఆత్మకూరు పురపాలక పరిధిలో పుట్టగొడుగుల అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్లు వెలుస్తున్నాయి. ముందుగా వ్యాపారులు అధికారులతో కుమ్మకై ఎలాంటి అనుమతులు లేకపోయిన ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తు ఎక్కడా పడితే అక్కడా అక్రమ వెంచర్లను కొనసాగిస్తు న్నారు. ఈ నేపద్యంలోనే ఆత్మకూరు పురపాలక పరిధిలో దాదాపుగా అనుమతులు లేని అక్రమ వెంచర్లు, లేవుట్లు వేసుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ జోబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి. ఆత్మకూరు ప్రాంతంలోని మిలటరి కాలనీ, శ్రీశైలం రోడ్డు, దుద్యాల రస్తా, కరివేన రస్తా, చరకకాలనీ, నంద్యాల టర్నింగ్ సమీపంలోని పలు ప్రాంతాలలో అక్రమ వెంచర్లు ఉపందుకుంటున్నాయని చెప్పవచ్చు. ఆడ్వాన్సుల పేరుతో ల్యాండ్ కన్వర్షన్ లేకపోయిన అక్రమ లేవుట్‌లలో ప్లాట్లు విక్రయాలు జరుపుకొని రిజిస్ట్రేషన్ సమయంలో ఇష్టం ఉంటే ప్లాట్ కొనుగోలు చేయండి లేకుంటే లేదంటూ కస్టమరులను ఇబ్బందులు పెడుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని చెప్పవచ్చు. అక్రమ లేవుట్లు పుట్టగొడుగుల పుట్టకొస్తున్నప్పటికి పురపాలక సంఘం, రెవెన్యూ అధికారులు, రియల్ఎస్టేట్ వ్యాపారులు కలసి అనాధికార అక్రమ లేవుట్లకు అనుమతులు ఎలా వస్తున్నాయనే విషయం తెలియాల్సి ఉంది. ఏదైన ఒక సమస్యపై అధికారుల దగ్గరకు పరిష్కారం చూపండి అని వెళ్లితే నెలల తరబడి కార్యాలయాల చుట్టు తిపుకుంటున్నారే తప్పా నిజమైన సామాన్యునికి ప్రభుత్వ శాఖలో న్యాయం జరగడం లేదని చెప్పవచ్చు. పైసే పరమాత్మ అంటూ ఆశాఖలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఫైల్ ముందుకు కదలాలంటే లక్షలు ముడుపులు ఇస్తున్నామని ప్రభుత్వ అధికారుల శాఖలపై ఆత్మకూరు ప్రాంతంలో అధికంగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైన్నప్పటి ల్యాండ్ కన్వర్షన్, టౌన్ ప్లానింగ్, సర్వే ఇచ్చిన రిపోర్టు అధికారంగా రియల్ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా అక్రమ లేవుట్‌లను వెంచర్లు వేస్తే జోరుగా ఆత్మకూరు పట్టణంలో జోరుగా జిరో దందా వ్యాపారం కొనసాగుతుంది.

**పక్క మండలం నాయకులతో కుమ్మకైన ఆత్మకూరు రియల్ఎస్టేట్ వ్యాపారులు..**

వ్యాపార రంగంలో అన్ని పార్టీల నాయకులతో కలసి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కొనసాగిస్తున్న విషయం అందరికి తెలిసిందే. 2024 సంవత్సరం ఎన్నికల్లో రెండు పార్టీల వైపు ఎంతో కీలకంగా పార్టీ గెలుపు కోసం పనిచేసిన వ్యాపారులు తమ పార్టీ అధికారంలోకి రాకపోవడంతో కొందరు ఆత్మకూరు పట్టణానికి చెందిన వైసిపి పార్టీ ముఖ్య నాయకులు పక్క మండలం టిడిపి నేతలతో చేతులు కలిపి వారు చేసే అక్రమ లేవుట్‌లకు అధికారులతో మంతనాలు జరిపి అనుమతులు ఇప్పించాలంటూ లక్షల రూపాయాలు ముడుపులు ఇస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. ఇటివలే కాలంలో ఆత్మకూరు పట్టణంలోని మిలటరి కాలనీ ఆర్‌డిటి కాలనీ సమీపంలో దాదాపు 30 ఎకరాలలో నూతనంగా వేసిన అక్రమ లేవుట్ వెంచర్లకు ల్యాండ్ కన్వర్షన్ అనుమతులు ఇప్పించేందుకు పక్క మండలానికి చెందిన అధికార పార్టీ నాయకుడుతో ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఓ క్రింది స్థాయి ఉద్యోగి మూడు ఫైల్ అనుమతులు ఇప్పిస్తామని ముడుపులు తీసుకున్నట్లు మరో సమాచారం. ఏదిఏమైన్నప్పటికి శ్రీశైలం నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ నాయకులకు సంప్రదింపులు చేయకుండా అవినీతి అక్రమాలు ఎక్కడా బయట పడుతాయో అని విషయంతో ఆత్మకూరు మండల తెలుగుదేశంపార్టీ నాయకులతో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పక్క మండలానికి చెందిన నాయకులతో కలసి ఆత్మకూరు ప్రాంత రియల్ ఎస్టేట్ వ్యాపారులు అధికారులతో చేతులు కలపి తమ వ్యాపారులు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

**ఆత్మకూరు పురపాలక కమీషనర్ హరిప్రసాద్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ...** ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ అనాధికారికంగా వెలసిన అక్రమ లేవుట్లపై చర్యలు తీసుకోవడం జరిగిందని ఆత్మకూరు పురపాలక కమీషనర్ ప్రభాతార్తతో తెలిపారు. పట్టణంలో వెలసిన అక్రమ వెంచర్లు, లేవుట్‌లపై టౌన ప్లానింగ్ అధికారులతో ప్రత్యేక సర్వే నిర్వహించామని తెలిపారు. ల్యాండ్ కన్వర్షన్ లేని అక్రమ వెంచర్లను 22కు పైగా గుర్తించామని అన్నారు. కర్నూలు, అర్బన్ డౌలప్‌మెంట్ ఆథారిటి అనుమతులు తీసుకోకపోతే ప్రభుత్వ నిబందనల మేరకు పలు సర్వే నెంబరులను బ్లాక్ లిస్టులో పేట్టే విదంగా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకుంటున్నార న్నారు. ఇదివరకే సర్వే నెంబరులతో సహ ప్రత్యేక ప్రకటనల ద్వారా ఆయా లేవుట్‌లపై వివరాలను ప్రచురించడం జరిగిందన్నారు.




## పంచాయతీ పాలన.. బలోపేతానికి ప్రక్షాళన..!

(మొదటి పేజీ తరువాయి ) :

ఈ సంస్కరణల్లో భాగంగా జాతీయపండుగల నిర్వహణకు మైనర్ పంచాయతీలకు రూ.10వేలు, మేజర్ పంచాయతీలకు రూ.25వేలు నిధులను పెంచినట్లుచెబుతూ ఆ మేరకు నిధులను కూడా విడుదల చేసినట్లు సమాచారం..మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి గ్రామానికి ఒప్రత్యేకత ఉంది.. కళలు, ఆహార పదార్థాల తయారీ, వస్త్రాల తయారీ, ఇతర కళాకృతుల తయారీ వంటి వాటికి మన గ్రామాలుప్రత్యేకం.. గ్రామసభలలో ఇలాంటి ప్రత్యేకతలను గుర్తించి వాటిని కుటీర పరిశ్రమగా తీర్చిదిద్ది ప్రోత్సాహించాలని ప్రభుత్వంభావిస్తోంది.. అలాగే గ్రామపంచాయతీలకు సంబందించిన స్థలంలో కలప, గడ్డివనాలు పెంచి పశు సంపదని అభివృద్ది చేయవచ్చని నిర్ణయించారు.. ఈ పనులనన్నీ ఉపాధి హామీ కింద చేపట్టడం ద్వారా కూలీలకు ఉపాధి లభిస్తుందని చెప్పవచ్చు..

ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల కింద ఇప్పటికే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు రూ. 990 కోట్లుమంజూరు చేసిన విషయం తెలిసిందే.. ఇలా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, ముఖ్యంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పంచాయతీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని చెప్పవచ్చు.. ప్రభుత్వ నిర్ణయంతో ఇక నుండిరాష్ట్రంలోని పంచాయతీలకు పునర్జీవం వస్తుందని సర్పంచుల్లో ఆశ మొదలైంది..

## సైన్స్ గ్రూప్‌లను ప్రవేశపెట్టాలి

**– డీసీవోకు వినతిపత్రం అందించిన విద్యార్థులు, బీసీ సంఘం నాయకులు తిక్కస్వామి**



**ఆలూరు రూరల్, ఆగస్టు24, ప్రభాతవార్త:** మండలంలోని అరికెర గురుకులంలో సైన్స్ గ్రూప్‌లను ప్రవేశపెట్టాలని జిల్లా డీసీవో శ్రీదేవికి విద్యార్థులు తల్లిదండ్రులు వినతిపత్రం అందించారు. వచ్చే ఏడాది నుండి సైన్స్ గ్రూప్‌లు ప్రవేశపెట్టడానికి అవకాశం ఉందని డీసీవో తెలిపారు.ఆలూరు మండల పరిధిలోని అరికెర గురుకుల పాఠశాలలో సైన్స్ గ్రూప్‌లను ప్రవేశపెట్టాలని కోరుతూ డీసీవో శ్రీదేవికి వినతిపత్రం అందించారు. శనివారం అరికెర గురుకుల పాఠశాలలో సైన్స్ గ్రూప్‌లను ప్రవేశపెట్టడానికై పేరెంట్స్ కమిటీతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల అభిప్రాయాన్ని కోరారు. వారు ఆర్ట్స్ గ్రూప్‌తోపాటు సైన్స్ గ్రూప్‌లను ప్రవేశపెట్టాలని కోరారు. లేనిపక్షంలో వచ్చే ఏడాది వరకు ఆర్ట్స్ గ్రూప్‌లను కొనసాగిస్తూ సైన్స్ గ్రూప్‌లను కూడా అందించాలని కోరారు. అలాగే పాఠశాల ముందు విరూపాపురం స్టోరేజి ట్యాంకు నుండి పక్క గ్రామాలకు నీరు అందిస్తున్నారని పైప్‌లైన్ నుండి మంచి నీటిని పాఠశాలకు అందించాలని బీసీ సంఘం నాయకులు తిక్కస్వామి కోరారు. జిల్లా కలెక్టర్‌కు సమస్యను విన్నవిస్తామని శ్రీదేవి తెలిపారు. గురుకులంలో ప్రస్తుతం ఉన్న ఎంఈసీ, సీఈసీ గ్రూప్‌లో ఉన్న సీట్లు కంటే తక్కువగా విద్యార్థులు చేరినందున కేవలం ఆరు మంది ఎంఈసీలో చేరడంతో ఆర్ట్స్ గ్రూప్ స్థానంలో సైన్స్ గ్రూప్ అందిస్తామని డీసీవో తెలుపగా ఉన్న గ్రూప్‌లను ఎత్తివేయకుండా విద్యార్థులు చేరేలా వచ్చే సంవత్సరం అవగాహన కల్పిస్తామని అలాగే సైన్స్ గ్రూప్‌లను కూడా ప్రవేశపెట్టాలన్నారు. ఆలూరు నియోజకవర్గం చాలా వెనుకబడి ఉందని ఇటీవలే బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలను కూడా తుగ్గలికి తరలిస్తున్నారని ఇలా ఉన్న పాఠశాలలను తరలించకుండా కొత్త కోర్సులను అందించాలని అలాగే టెక్నికల్ కోర్సులైన ల్యాబ్ టెక్నిషియన్, ఒకేషనల్ కోర్సులను కూడా అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. అందరి సమస్యలు విన్న డీసీవో ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, విద్యా కమిటీ చైర్మన్ చంద్ర పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై అలసత్వం వహించొద్దు

**కర్నూలు మున్సిపల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** నగర పాలక హెల్ప్‌లైన్ ద్వారా వచ్చే ఫిర్యాదులను సంబంధిత విభాగాలకు పంపడంతో అలసత్వం వహించొద్దని నగర పాలక కార్యాలయ మేనేజరు ఎన్ చిన్నరాముడు సూచించారు. నగర పాలక కార్యాలయంలోని ప్రజా ఫిర్యాదుల స్వీకరణ విభాగాన్ని శనివారం మేనేజరు అకస్మిక తనిఖీ చేశారు. గత మూడు నెలలుగా వచ్చిన ఫిర్యాదులు వాటి పరిష్కారాలకు సబంధించిన రిజిష్టర్‌లను పరిశీలించారు. కాగ గడిచిన మూడు నెలల్లో హెల్ప్‌లైన్, వాట్సాప్ ద్వారా మొత్తం 628 సమస్యలు రాగ వాటిలో 528 సమస్యలు పరిష్కారం అయ్యాయి.ఇందులో ప్రజారోగ్య విభాగానికి సబంధించి 256 ఫిర్యాదులు రాగ, అందులో 206 సమస్యలు పరిష్కారం అయ్యాయి. మిగిలిన సమస్యల్లో పశువుల బెడదకు సంబంధించినవి అధికంగా ఉన్నాయి. ఇంజనీరింగ్ విభాగానికి సబంధించి 352 ఫిర్యాదులు అందగా వాటిలో 311 సమస్యలు పరిష్కారం అయ్యాయి. మిగిలిన వాటిలో రహదారులు, మురుగుకాల్వల నిర్మాణాలకు సంబంధించిన సమస్యలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈసందర్భంగా మేనేజరు మాట్లాడుతూ హాల్ కెఎంసి కార్యక్రమానికి నగర పాలక సంస్థ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వచ్చిన ప్రతి ఫిర్యాదుకు పారదర్శకంగా జవాబుదారి తనం పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజలు నగర పాలక కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా ఏవైనా ఫిర్యాదులు వుంటే 7422992299కు కాల్ లేదా వాట్సాప్ ద్వారా సమస్య తెలుపవచ్చున్నారు. ఇప్పటి వరకు వచ్చిన సమస్యల్లో దాదాపు పరిష్కారం అయ్యాయని మిగిలిన సమస్యలకు సబంధించి పరిష్కార చర్యలు వివిధ దశల్లో ఉన్నట్లు మేనేజరు పేర్కొన్నారు.

## గూడూరు తాహశీల్దార్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**– ఎమ్మెల్యేకు కోరం సభ్యుల వినతి**




**గూడూరు,ఆగస్టు 24, ప్రభాతవార్త :** శిథిలావస్థకు చేరిన గూడూరు తాహశీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి నిధులను మంజూరు చేయించాలని కోరం సభ్యులు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి విన్నవించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంకు ఎంపీపీ సునీత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దస్తగిరి హజరయ్యారు. ఈ సందర్భంగా కోరం సభ్యులంతా మండలంలో నెలకొన్న సమస్యల గురించి ఎమ్మెల్యేకి వివరించారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే సమావేశంలో ప్రసంగించారు. కోడుమూరు నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయమన్నారు. శిథిలావస్థకు చేరిన భవన నిర్మాణాలకు అవసరమయ్యే నిధులను మంజూరు చేయించేందుకు తాను వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానన్నారు. అంతే గాక ఇక్కడ నెలకొన్న సమస్యలను అన్నింటినీ పరిష్కరించేందుకు అవసరమయ్యే నిధులను మంజూరు చేయిస్తానని హామీచ్చారు. ప్రస్తుతం గ్రామాలల్లో తలెత్తుతున్న తాగు నీటి సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటానన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో జయసింహారెడ్డి,తాహశీల్దార్ రామాంజినేయులు, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటీసీలు, ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ఆదోనిటౌన్, ఆగస్టు24, ప్రభాతవార్త;** మీకు తెలుసా అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు హెచ్ఐవీ ఎయిడ్స్ పట్ల అవగాహన సదస్సు కల్పిస్తున్నట్లు ప్రాజెక్ట్ మేనేజర్ మాలిక్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏఐడీఎస్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు డీఏపీసీయూ ఆదేశాల మేరకు ఆర్డిప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవాహన కార్యక్రమాన్ని ఆదోని పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ మాలిక్ మాట్లాడుతూ హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు , హెచ్ఐవీ ఎయిడ్స్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్న దానిపై వివరించినట్లు చెప్పారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపు లేకుండా సమాజంలో కలిసి జీవించాలన్నారు. హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధి సంబంధం గురించి సుఖ వ్యాధులు, చికిత్సలు, హెచ్ఐవీ ఎయిడ్స్ యాక్ట్-2017, ఏఆర్టీ మందులు, టోల్ ఫ్రీ నంబర్ 1097 గురించి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ జి.వెంకటరమణారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు కారాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం జి.వెంకటరమణారెడ్డి, ఆర్డిప్ స్టాఫ్, ఏఎన్ఎంలు అనిత, ఓఆర్‌డబ్ల్యూ రంగన్న, బి.వెంకటేష్, ఎం.తులసి, ఓఆర్‌డబ్ల్యూ, కవిత, ఓఆర్‌డబ్ల్యూ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకొండి..



**కోసిగి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** కర్నూలు ఆర్ఆర్ ఆసుపత్రి, స్పైన్ క్యూర్ ఆసుపత్రిల సహకారంతో ఈ నెల 27 మంగళవారం కోసిగిలో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్యశిబిరంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోలామన్‌పేటకు చెందిన రెవరెండ్ ఫాదర్ బాలయేసు తెలిపారు..కోసిగిలోని మౌంట్‌కార్మెల్ పాఠశాల ఆవరణంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరంలో కర్నూలు ఆర్ఆర్ ఆసుపత్రికి చెందిన జనరల్ సర్జన్ డాక్టర్ బాలమద్దయ్య, ల్యాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ రాహుల్, మెదడు, నరాల బలహీత ఫిజీషియన్ డాక్టర్ రోహిత్, ఎముకల చికిత్స సర్జన్ డాక్టర్ రాఘవేంద్రరావు, పళ్ల డాక్టర్ సుగుణలు హాజరై పరీక్షలను నిర్వహిస్తారని బాలయేసుతెలిపారు..ఈ సూపర్ స్పెషలిస్టు వైద్యుల సహకారంతో గ్యాస్ ట్రబుల్ ఉన్న వారికి ఉచితంగా ఎండోస్కోప్, న్యూరాలాజీ, నడుమునొప్పి, నరాల బలహీనత, పక్షవాతం, గుండెపోటు, వణుకుట, మూర్ఛ, వెన్నుపూస తదితర వ్యాధులకు సంబందించి బాధపడుతున్న వారు ఈ శిబిరంలో చూపించుకోగలరన్నారు..మిగతా అని వ్యాధులకు సంబందించిన ఆపరేషన్‌లు కూడా ఉచితంగానిర్వహించేందుకు డాక్టర్లు సిద్దంగా ఉన్నారని కావున కోసిగి మండల ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

## బైక్ దొంగను అరెస్ట్ చేసిన పోలీసులు

**– స్వాధీనం చేసుకున్న బైక్‌లు, నగదు, గుడి గంటలు**



**ఆలూరు రూరల్, ఆగస్టు24, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గంలో పరిధిలోని పలు దేవాలయాల్లో గుడి గంటల దొంగతనంతోపాటు బైక్, ఆటోను చోరీ చేసిన దొంగను అరెస్ట్ చేసినట్లు ఆలూరు సీఐ శ్రీనివాస నాయక్, ఎస్ఐ నరసింహులు తెలిపారు. శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనంతపురం జిల్లా విడపనకల్లు మండలం కడాదారబెంచీ గ్రామానికి చెందిన గురువయ్య ఆచారి కుమారుడు భాస్కరాచారి ఆలూరు, దేవనకొండ, మంత్రాలయం మండలాల్లో మూడు బైక్‌లు, ఆటో, దేవుడి హుండీ, గంటలను దొంగిలించాడన్నారు. అలాగే మొలగవెల్లి గిడ్డాంజనేయస్వామి దేవాలయంలో గంటను, హుండీని చోరీ చేస్తుండగా ఆ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయన్నారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు గుంతకల్ రోడ్డులో ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేసినట్లు వారు తెలిపారు. నిందితుడు దొంగిలించిన సొమ్మును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అదేవిధంగా గిడ్డాంజనేయస్వామి దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేయించి వారికి గంట అప్పజెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దఅనంతాపురం గ్రామంలో 104వైద్యసేవలు డాక్టర్ పవన్‌కుమార్




**ఆత్మకూరు,ఆగష్టు24,ప్రభాతవార్త:** బైర్లూటి ప్రాథామిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని శనివారం మండల పరిధిలో పెద్దఅనంతాపురం గ్రామం లో 104 వాహనం ద్వార గ్రామ ప్రజలకు అంగన్‌వాడి చిన్నారులకు విద్యార్థులకు ప్రత్యేక వైద్య శిభిరంను డాక్టర్ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగిందని అన్నారు. ఈ వైద్యపరీక్షలో గ్రామ ప్రజలకు మదుమేహ, రక్తపోటు, గర్బవతులకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు సరపరా చేశారు. ఆనారోగ్యంతో బాదపడుతున్న ప్రతి ఒక్కరు వైద్యఆరోగ్య జాగ్రత్తలు పాటించి వైద్యులు సూచించిన మందులను తప్పనిసరిగ్గా వినియోగించుకోవాలని తెలిపారు. రక్తపాటు, మదుమేహం గల వ్యాది గ్రస్తులు విడివిడిగా వాడాలన్నారు. అంగన్‌వాడి కేంద్రంను సందర్శించి పిల్లల ఎత్తు, తగ్గిన బరువు వివరాలను తనీఖీ చేశారు. చేతుల పరిశుభ్రత గురించి అంగన్‌వాడి టీచర్, ఆయాలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అహ్మద్, ఆరోగ్య కార్యకర్తలు బాస్కర్, లత, డేటా ఎంట్రి ఆపరేటర్ రవి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## కోసిగి ఎంఈవో-2గా శోభారాణి నియామకం..



**కోసిగి, ఆగస్టు 24, ప్రభాతవార్త :** కోసిగి మండల విద్యాధికారిణి-2గా శోభారాణి నియామకం జరిగింది..కోసిగిలో ఎంఈవో-2గా విధులు నిర్వర్తిస్తున్న నాగేశప్పనుజిల్లా విద్యాధి కారులు సస్పెండ్ చేయడంతో వీరి స్థానంలో కౌతాళం ఎంఈవో-2గా ఉంటున్న శోభారాణికి కోసిగి మండల విద్యాశాఖ అదనపు బాధ్యతలను అప్పగించింది.. ఈమేరకు శోభారాణి శనివారం కోసిగిలోని ఎంఆర్‌సీ కేంద్రంలో ఇంచార్జ్ బాధ్యతలను స్వీకరించారు..మండలంలో విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, విద్యార్థులు బడిబాట పట్టించే దిశగా ప్రణాళికలను సిద్ధంచేస్తానన్నారు..ముఖ్యంగా తల్లిదండ్రులతో పాటు వలస వెళ్లే పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించేందుకు ఉపాధ్యాయులు,గ్రామస్తుల సహకారంతో ముందుకు వెళ్తానన్నారు..అక్షరాస్యతను పెంచేందుకు కృషి చేస్తానన్నారు..

## వార్తకు స్పందన



**అవుకు, ఆగష్టు 24, ప్రభాతవార్త:** విద్యుత్‌తీగలు యమపాశాలు అనే శీర్షికతో ప్రభాత వార్తలో ప్రచురితమైన వార్తకు స్పందన లభించింది. వార్తకు స్పందించిన ట్రాన్స్‌కో ఏఈ పక్కీరయ్య మరియు లైన్‌మెన్ భాస్కర్‌లు శనివారం సమస్యను పరిష్కరించారు. పట్టణంలోని అగ్రహారవీధిలో విద్యుత్ తీగలు భవనానికి తక్కువ ఎత్తులో వేలాడుతుండడం వల్ల ప్రమాదం పొంచి ఉందని గ్రహించి వాటిని భవనానికి దూరంగా అమర్చడం జరిగింది. దీంతో ఆగ్రహారవీధిలోని ప్రజలు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్పత్తి పెంచేందుకు తయారు కేంద్రం ఏర్పాటు




**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 24, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఉండేందుకే పిడిలైట్ రాఫ్ నూతన తయారీ కేంద్రాన్ని జడ్‌చర్లలో ప్రారంభించడం జరిగిందని తెలపడానికి తమకెంతో గర్వంగా ఉందని పిడిలైట్ రాఫ్ మేనేజింగ్ డైరెక్టరు భరత్ పూరి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడిలైట్ పరిశ్రమ నుండి పెరెన్నిక గల టైల్స్ ఎడ్హెసిన్ ఉత్పత్తి మరింత పెరగనుందని స్పష్టం చేశారు. తద్వారా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఈశాన్య, కర్నాటక మార్కెట్‌లో అత్యంత నాణ్యత ప్రమాణాలు కలిగిన టైల్స్ ఎడ్హెసిన్ ఉత్పత్తుల డిమాండ్ తీర్చేందుకు ఎంతగానో దోహదపడుతుందని ఆయన తెలిపారు. వినియోగదారుల డిమాండ్‌కు అనుగుణంగా ప్రిమియం ఉత్పత్తులకు ఉన్న డిమాండ్‌ను తాము అందిపుచ్చుకోనున్నామని భరత పూరి ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుగా ఈ తయారీ కేంద్రం పిడిలైట్ దీర్ఘకాలిక వృద్ధి వ్యూహానికి అనుగుణంగా భవిష్యత్తు విస్తరణకు విస్తృత అవకాశాలు అందిస్తుందని భరత్‌పూరి స్పష్టం చేశారు. అలాగే పర్యావరణ లక్ష్యాలకు అనుగుణంగా 80 శాతం సౌరశక్తితో నడుస్తుందని నిర్మాణ రసాయనాల రంగంలో పర్యావరణ అనుకూల తయారికి కొత్త ప్రమాణాలను ఎర్పరుస్తుందని భరత్‌పూరి వెల్లడించారు.

## నీట్ పీజీ సత్తాచాటిన మెడిసిన్ విద్యార్థి ప్రణయ్‌రెడ్డి



**వెలుగోడు, ఆగష్టు 24, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణ వంశీధర నర్సింగ్‌హోం యాజమాన్యం డా.శివరామిరెడ్డి, డా.పద్మదంపతుల కుమారుడు సి నాగశశి ప్రణయ్‌రెడ్డి నీట్ పీజీలో 1272 ఆల్ ఇండియా ర్యాంకుతో సత్తాచాటారు. ఈవిద్యార్థి 10వ తరగతిలో 10/10 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ గుంటూరు గురుస్ కళాశాలలో స్టేట్ రెండవ ర్యాంకు సాధించారు. నీట్‌లో 1440 అల్ ఇండియా ర్యాంకు సాధించి చత్తీష్‌గడ్ ఎయిమ్స్‌లో చేరి ఎంబిబిఎస్ పూర్తిచేశాడు. ప్రస్తుతం వెలువడిన నీట్ పీజీ ఎంట్రెన్స్ ఫలితాల్లో కూడ 1272 అల్ ఇండియా ర్యాంకు సాధించి ప్రతిభ చాటాడు. ఈమెడిసిన్ విద్యార్థి పీజీలో జనరల్ మెడిసిన్ లేదా రెడియోలాజీ కోర్సులో చేరడానికి ఆసక్తిగా ఉన్నాడు.వెలుగోడు పట్టణంలో వైద్యవృత్తికే వన్నె తెచ్చిన డాక్టర్లుగా పేరొందిన డా.శివరామిరెడ్డి, పద్మల కుమారుడు ప్రణయ్‌రెడ్డి పీజీ అనంతరం పట్టణ ప్రజలకు వైద్యసేవలు అందించి మంచి గుర్తింపు పొందాలని ప్రజలు కోరుకుంటున్నారు. నీట్ పీజీలో ప్రతిభ చాటిన నాగశశి ప్రణయ్‌రెడ్డిని ఆర్ఎంపీ డాక్టర్లు, బంధుమిత్రులు, పట్టణ ప్రజలు అభినందనలు తెలిపారు.

## వేల్ఫేర్ అసిస్టెంట్‌లకు స్కూల్స్‌లో మరుగుదొడ్ల శుభ్రత తనఖీ ఫోటోల బాధ్యత నుండి తప్పించాలి



**పగిడ్యాల, ఆగస్టు 24,ప్రభాతవార్త :** వేల్ఫర్ అసిస్టెంట్‌లకు ప్రభుత్వ పాఠశాలలలో మరదొడ్ల శుభ్రత తనిఖీ , ఫోటోలు తీసే బాధ్యతలు అప్పగించారనీ ఆబాధ్యత నుండి తప్పించే ఉత్వర్వులను ఉపసంహరించుకోవాలనీ కోరుతూ మండల అభివృద్ధి అధికారి బివి. రమణకు మండల వేల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌లు వినతిపత్రం శనివారం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు బాతురూముల ఫోటోలు తీయడం అవమానకరంగావుందనీ, తమ ఆత్మగౌరవానికి భంగం వాటిల్లుతుందనీ వారు నిరసన వ్యక్తం చేయంతో ఫోటోలు తీసే ఉత్తర్వులు తీసేబాధ్యతనుండి తప్పించారనానరు.ఆపనిని వేల్ఫేర్ అసిస్టెంట్‌లకు అప్పగించడంకించపరిచేవిధంగావుందన్నారు. మాపోస్టు కనీస విద్యాఅర్హత గ్రాడ్యు వేషన్, పీజీ, బిటెక్, ఎంటెక్, ఎంబిఏ, పిహెచ్‌డిలు చేసినవారున్నారన్నారు. తమ ఆత్మాభిమానాన్ని కించపరిచేవిధంగా వేల్ఫేర్ అసిస్టెంట్‌లకు బాధ్యతలు అప్పగించేందుకు ఉత్తర్వులు ఇవ్వడం బాధకరంగావుందనీ, కానీ ఉత్తర్వులను ఉపసంహారించుకోవాలనీ మండల వేల్ఫేర్ అసిస్టెంటు మండల అభివృద్ధి అధికారి బివి.రమణకు ఇచ్చిన వినతిత్రంలో కోరారు.

## వరిలో సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు



**కొత్తపల్లి, ఆగష్టు 24, ప్రభాతవార్త:** వరిపంటలో సమయానుసారంగా సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి హేమలత రైతులకు సూచించారు. శనివారం గువ్వలకుంట్ల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ అధ్వర్యంలో వరిపంటలో పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. వరి పంటలో అధిక దిగుబడులు సాధించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వరిలో జింక్ లోపం నివారణకు జింకు సల్ఫేట్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే వేప నూనెను పిచికారి చేయడం వలన పురుగు గుడ్లను నాశనం చేయవచ్చున్నారు. సింథటిక్ ఫైరి ట్రాయిడ్స్ అయినటువంటి మందులను వాడకూడదన్నారు. పొలంలో ఎకరాకు నాలుగు నుంచి ఐదు లింగాక చిన్న బుట్టలను ఏర్పాటుచేసుకోవాలని దీని ద్వారా పురుగు ఉధృతిని గమనించి నివారణ చర్యలు చేసుకోవచ్చున్నారు. ఈకార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు మెరుగైన సేవలు అందించాలి



**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 24, ప్రభాతవార్త:** నగర పాలక ఉద్యోగులకు మెరుగైన సేవలు అందించాలని కార్యాలయ మేనేజరు ఎన్ చిన్నరాముడు ఎస్బీఐ బ్యాంకు నగరపాలక బ్రాంచ్ అధికారులకు సూచించారు. శనివారం నగర పాలక కార్యాలయంలో ఎస్బీఐ నగర పాలక బ్రాంచ్ మేనేజరు డి రాజేంద్రరావు, నగర పాలక కార్యాలయ మేనేజరును కలిశారు. ఈసందర్భంగా నగర ఉద్యోగులకు రుణాలు, సేవలు, ప్రయోజనాలపై కాసేపు చర్చించారు.

## శిశువు మృతిపై విచారణ చేపట్టిన అధికారులు



**పాములపాడు, ఆగష్టు 24, ప్రభాతవార్త:** పాములపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యసిబ్బంది నిర్లక్ష్యంతో శిశువు మృతి చెందాడన్న ఘటనపై జిల్లా ప్రోగ్రామ్ అధికారి కాంతరావు నాయక్, నోడల్ అధికారి జగదీష్, ఏఓ డా.భరత్‌లు శనివారం రాత్రి స్థానిక ఆసుపత్రిలో విచారణ చేపట్టారు. ఈసందర్భంగా వైద్యులు నాగలక్ష్మీదేవి, గులాబ్‌షా, స్టాఫ్ నర్సు సౌజన్యలను విచారించారు. అలాగే బాధితులరాలు సునీత, కుటుంబ సభ్యులను విచారించి అన్నివిషయాలను నోట్ చేసుకున్నారు. విచారణ నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పూర్తి వివరాలు పరిశీలించిన అనంతరం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఘనంగా రథోత్సవ ఉత్సవాలు



- బిందెసేవ ఊరేగింపు

**హాలహర్వి, ఆగస్టు24, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హాలహర్వి సమీపంలో వెలిసిన శ్రీ ఆంజనేయస్వామి రథోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, పాలాభిషేకం, గణపతిపూజ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి మంగళహారతులు, పల్లకిసేవ తదితర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు బిందెసేవను ఊరేగింపు నిర్వహించారు. బాపురం సమీపంలో ఉండే కొండలో స్వామివారి పాదాలకు జలాభిషేకం చేసి అక్కడి నుంచి బిందెసేవతో ఊరేగింపు చేపట్టారు. అనంతరం ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగించి రథంపై ప్రతిష్టించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు



చేసిన తర్వాత భక్తుల జయజయ ధ్వనులతో స్వామివారి రథ చక్రాలు ముందుకు కదిలాయి. రథాన్ని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి తిరిగి రథాన్ని యధా స్థానంలో నిలిపారు. స్వామివారి ఉత్సవాలు తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హాలహర్వి ఎస్ఐ చంద్ర బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులువెంటకేష్‌రెడ్డి, ప్రహ్లాద్‌రెడ్డి, శ్రీధర ప్రహ్లాదస్వామి, సీతారాముడు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**నంద్యాల టెక్కె, 24 ఆగస్టు, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం సంజీవనగర్‌లోని శ్రీ శాంతినికేతన్ పాఠశాలలో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు శాంతినికేతన్ విద్యాసంస్థల అధినేత సుధాకర్, కరస్పాండెంట్ రమ్యారెడ్డిలు హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించగా వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.




హిందూ సాంప్రదాయ పండుగలలో శ్రీకృష్ణాష్టమి ప్రముఖమైనదని, దేశమంతా ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని, శ్రీ కృష్ణుని బాల్యం, అల్లరిచేష్టలు, దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం శ్రీకృష్ణుడు చేసిన పలు అంశాలను గురించి పాఠశాల అధినేత సుధాకర్ విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులచే ఉట్టి కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారుల సూచనలు పాటించడం ద్వారా అధిక దిగుబడి పొందవచ్చు

డీఏఓ మురళీకృష్ణ



**నంద్యాల టెక్కె, 24 ఆగస్టు, ప్రభాతవార్త:** వ్యవసాయ అధికారులు ఇచ్చే సూచనలు, సలహాలు పాటించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని నంద్యాల జిల్లా వ్యవసాయాధికారి (డీఏఓ) వైవీ.మురళీకృష్ణ పేర్కొన్నారు. పొలంబడి కార్యక్రమంలో శనివారం డీఏఓ నంద్యాల మండలం బిల్లలాపురం గ్రామ రైతు సేవాకేంద్రంలో ఏడీఏ రాజశేఖర్, మండల వ్యవసాయాధికారి ఇ.ప్రసాదరావుతో కలిసి ఎంపిక చేసిన పొలంబడి రైతులతో సమావేశమై మేలైన వ్యవసాయ పద్ధతులను రైతులకు వివరించారు. వరి నారుని సూడోమోనస్ ద్రావణంలో ముంచి నారు వేయడం ద్వారా అగ్గితెగులును నివారించవచ్చని, అలాగే నారు కొనలను త్రుంచి నాటడం వల్ల కాండం తొలుచు పురుగు గుడ్లను నాశనం చేయడంతోపాటు పురుగు ఉధృతిని అదుపులో పెట్టవచ్చన్నారు. నారు వేసేటప్పుడు 25-30రోజుల నారుని ఒకటి లేదా రెండు నారు కర్రలను మాత్రమే నాటడం ద్వారా అధిక పిలకలు వచ్చి అధిక దిగుబడులు వస్తాయని వారు తెలిపారు. ఒక చదరపు మీటరుకు 33కుదుర్లు ఉండేలా నాటుకోవడం ద్వారా మొక్కలకు గాలి బాగా అందుతుందని అలాగే గట్ల మీద కంది నాటుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో వీఏఏలు అనిల్‌కుమార్, శివనాయక్, చక్రధర్‌తో పాటు పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ గొప్ప అవకాశం

- తహసీల్దార్ విద్యాసాగర్



**గడివేముల, ఆగస్టు24, ప్రభాతవార్త;** గడివేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలు, స్కూల్ కమిటీ ఛైర్మన్‌లు, విద్యా సంక్షమ సహాయకులతో శనివారంనాడు తహసీల్దార్ విద్యాసాగర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్ విద్యాసాగర్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ (సార్వత్రిక విద్యాపీఠం) ద్వారా చదువు మధ్యలో మానేసిన వారి కోసం, పది మరియు ఇంటర్మీడియట్ కోర్సులను ఇంటి వద్దనే చదువుకుంటూ పరీక్షకు హాజరై పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ మేరీ సునీత మాట్లాడుతూ ఈ సర్టిఫికెట్లు అన్నీ రకాలైన ఉద్యోగ అవకాశాలకు, ఉన్నత చదువులకు ఉపయోగించుకోవచ్చన్నారు. ఎంఈఓ విమల వసుంధరదేవి మాట్లాడుతూ పాఠశాలల యొక్క టాయిలెట్లకు సంబంధించి, పరిశుభ్రత వివరాలను ఇప్పటి నుంచి పాఠశాల ఎస్ఎంసీ కమిటీ వారు, విద్యాసంక్షేమ సహాయకులు ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఎస్ఎంసీ కమిటీ వారు ప్రతి బుధవారం, శుక్రవారం, విద్యా సంక్షేమ అధికారులు ప్రతి సోమవారం, గురువారం నమోదు చేయాలన్నారు. అనంతరం ఓపెన్ స్కూల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, స్కూల్ కమిటీ ఛైర్మన్‌లు, విద్యా సంక్షేమ సహాయకులు పాల్గొన్నారు.

## సిఐ,ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసిన వైసిపి నాయకులు

**మంత్రాలయం,ఆగస్టు 24,ప్రభాతవార్త:**
మంత్రాలయం నూతన సిఐ పుల్లెం రామాంజులు,ఎస్ఐ పరమేష్ నాయక్‌ను మండల పరిధిలోని వగరూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.గ్రామ సర్పంచ్ కురువ లింగారెడ్డి,వీరారెడ్డి,కోలే మాభాష తదితర వైసిపి నాయకులు కలిసి వీరికి శుభాకాంక్షలు తెలియజేశారు.దుశ్శాలువా,పూలమాల వేసి సత్కరించారు. శాంతిభద్రతల విషయంలో గ్రామాల నాయకులు,ప్రజలు సహకరించాలని సిఐ కోరగా తప్పకుండా ప్రజలు,నాయకుల సహకారం తప్పకుండా ఉంటుందని వారు పోలీసులకు హామీ ఇచ్చారు.



## రుద్రవరంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తాం

**పాములపాడు, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రుద్రవరం గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని విద్యుత్‌శాఖ ఏడి రమేష్ అన్నారు. శనివారం మండలంలోని రుద్రవరం గ్రామంలో జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పాత ట్రాన్స్‌ఫార్మర్ తొలగించి మరో ప్రాంతంలో ఏర్పాటు చేయాలని గ్రామస్థులు విన్నవించారు. దీంతో తహశీల్దార్ సుబ్రదమ్మ, ఎస్ఐ సురేష్‌బాబు గ్రామానికి వెళ్లి మాట్లాడారు. ప్రస్తుతం ఏర్పాటు చేయనున్న ప్రాంతంలో తమకు ఇబ్బందిగా ఉంటుందని గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళ వాపోయారు. గతంలో విద్యుత్‌తో ప్రమాదాలు జరిగాయని ప్రభుత్వ స్థలంలోనే ఏర్పాటు చేయాలని కోరారు.

## అనారోగ్యంతోనే విఓఏ మృతి



**దేవనకొండ,ఆగస్టు 24,ప్రభాతవార్త:** మండలంలోని గుండ్లకొండ గ్రామ పొదుపు సంఘాల విఓఏగా పనిచేస్తున్న రంగస్వామిగౌడ్ లివర్ అనారోగ్య సమస్యతో గతరెండు రోజులక్రితం మరణిస్తే పరామర్శించడానికి వచ్చిన అలూరు ఎంఎల్ఏ విరూపాక్షి గ్రామంలోని ఎన్‌డిఏ కూటమి నాయకుల ఉద్యోగం తొలగించాలనే ఒత్తిళ్ళకు గురిచేశారని అరోపించడం తగదని కర్నూలు పార్లమెంటరీ టిడిపి కార్యనిర్వహక కార్యదర్శి రాందాస్‌గౌడ్ తీవ్రంగా ఖండించారు.శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు విఓఏలు వాస్తవాలు తెలుసుకోకుండా టిడిపి నాయకులు మృతుడు రంగస్వామిగౌడ్ ఉద్యోగం తొలగిస్తారనే ప్రచారం చేయడం జరిగిందని అన్నారు.కుటుంబ సభ్యులతో వాస్తవాలు తెలుసుకోకుండాఎన్‌డిఏ కూటమిపై బురద జల్లడం సబబు కాదని హెచ్చరించారు.ఈ సమావేశంలో పాల్గొన్న మృతుని సోదరుడు సోమశేఖర్‌గౌడ్‌ను ప్రభాతవార్త ప్రశ్నించగా అనారోగ్యంతోనే తన సోదరుడు మృతి చెందాడని దీనిని రాజకీయం చేయడం మంచిపద్ధతి కాదన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులు దూరం

**కొత్తపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులు దరిచేరవని ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డా.జబిర్ ప్రజలకు సూచించారు. ఆయన శనివారం ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలోని కపిలేశ్వరం మరియు ఎర్రమఠం గూడెం ప్రాంతాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులపై



అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వర్షాలు అధికంగా ఉన్నందున వర్షపునీరు నిలిచి దోమలు, ఈగలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ఈగల లార్వ పెరుగుదల కారణమైన వస్తువులు కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, పాత సామానులు తీసి పారవేయాలన్నారు. ఇంటి పరిసరాల చుట్టు శుభ్రత పాటించాలని సూచించారు. రోజువారిగా వాడే నీటిని నిల్వ ఉంచుకోకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. తాగేనీటిని వేడిచేసి చల్చార్చుకొని తాగాలన్నారు. అలాగే అటవీ ప్రాంతంలోకి వెళ్లె వారి పేర్లు రిజిష్టర్‌లో నమోదు చేసి వారిపై నిరంతర పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆసిస్టెంటు మలేరియా అఫీసరు వరప్రసాద్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్‌లు శాంతమ్మ, సత్యంరెడ్డి, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థిని



**గడివేముల, ఆగస్టు24, ప్రభాతవార్త;** గడివేములలోని మోడల్ స్కూల్‌లో చదివిన విద్యార్థినీ వర్షిత ట్రిబుల్ ఐటీలో థర్డ్ ఫేస్ కౌన్సెలింగ్‌లో భాగంగా శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీలో సీటు సాధించడం జరిగిందని ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. శనివారం ప్రిన్సిపాల్ విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతిలో 600 మార్కులకు గానూ 564 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచిందని, ఇప్పుడు ట్రిబుల్ ఐటీలో సీటు సాధించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థిని వర్షిత మాట్లాడుతూ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించడంతోనే తాను పదిలో మంచి మార్కులు సాధించడం జరిగిందన్నారు. తనకు ట్రిబుల్ ఐటీలో సీటు వచ్చిందని తెలిపారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థిని వర్షితను అభినందించారు.

## మళ్లీ చదువుకునేందుకు సార్వత్రిక విద్యద్వారా అవశాకం కల్పిస్తుంది




- మండల అధికారులు

**పగిడ్యాల, ఆగస్టు 24,ప్రభాతవార్త :** చదువు మధ్యలో మానేసినవారు మళ్లీ చదువకునేందుకు ప్రభుత్వం సార్వత్రిక విద్యద్వారా అవకాశం కల్పిస్తుందనీ ఎంఈఓ పి.సుభాన్,ఎంపిడిఓ బివి.రమణ అన్నారు.మండల కేంద్రమైన పగిడ్యాలలో శనివారం ఆంధ్రప్రదేశ్ సొసైటీ అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ ఓపన్‌స్కూల్‌సొసైటీ 2024-25 విద్యాసంవత్సరానికిగాను 10, ఇంటర్మీడియెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరిస్తుందన్నారు.గ్రామీణ యువత, బాలికలు, ఎస్సీ,ఎస్టీలు ప్రత్యేక అవసరాలుగల వారికి విద్యనందించడేమ ఓపన్ స్కూల్ లక్ష్యమన్నారు. అభ్యర్థి ఏదైనా పాఠశాలలో చదివివుంటే టీసీ గానీ ఏపాఠశాలలో ప్రవేశం పొందకపోయినా ఎటువంటి విద్యార్హతలేకపోయినా చదువకోవాలనే కుతూహలంవుంటే 10లో ప్రవేశంపొందవచ్చన్నారు. వయోపరిమితి 2024ఆగస్టు 31నాటికి 14నిండివుండాలనీ గరిష్ఠవయోపరిమితిలేదన్నారు. ఇంటర్మీడియెట్‌లో గుర్తింపు పొందిన బోర్డునుండి 10లో ఉత్తీర్ణులవ్వాలి,తెలుగు, ఉర్దు,మాధ్యమాల్లో ఒక దాన్ని ఎంపిక చేసుకోవచ్చునీ,వయోపరిమితి 2024ఆగస్టు 31 నాటికి 15ఏళ్లు నిండివుండాలన్నారు. ఎంపిసీ, బైపీసీ, ఎంబైపొసా, ఎంఈసీ, ఎంఈసీ, హెచ్ఈసీ ,సీఈసీ గ్రూపులు ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌లో ఈనెల 27వతేదీవరకు దరఖాస్తులు చేసుకోవచ్చునీ అపరాదరుసుముతో సెప్టెంబరు 4వతేదీవరకు చేసుకోవచ్చునీ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ఎంఈఓ పి.సుభాన్, ఎంపిడిఓ బివి.రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## బృందావన్ పాఠశాలలో క్రిష్టాష్టమి వేడుకలు



**వెలుగోడు, ఆగస్టు 24, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలోని బృందావన్ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి జన్మదినం సందర్భంగా బృందావన్ పాఠశాల విద్యార్థులు కృష్ణుని వేషధారణ ధరించి అందరిని ఆకట్టుకున్నారు. విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలువడంతో పాఠశాల కరస్పాండెంట్ ఫయాజ్ అలిఖాన్ అభినందించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ ఫయాజ్ అలిఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో రాణించాలని సూచించారు. ప్రతియేటా శ్రీకృష్ణాష్టమి జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులు కృష్ణుని వేషధారణ ధరించి ఆకర్షణగా నిలుస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం నృత్యప్రదర్శనలు నిర్వహించారు.

## స్కాలర్స్ స్కూల్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**నందికొట్కూరు,ఆగస్టు 24,ప్రభాతవార్త:**
పట్టణంలోని స్కాలర్స్ హైస్కూల్ నందు శనివారం ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు చిన్ని కృష్ణుడి వేషధారణ, గోపికలుగా దుస్తులు ధరించి చేసిన కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అలాగే చిన్నారులు ఉట్టికొట్టేందు చేసిన కోలాహాలం ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్స్ కాళ్ళూరి శివప్రసాద్, కాళ్ళూరి లక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.



## విధ్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ



**తుంగభద్ర(మంత్రాలయం), ఆగస్టు 24,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుంగభద్ర గ్రామంలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గతసంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థినీ,విద్యార్థులకు క్రిమి సంహారక మందుల కంపెనీ బయోస్టాడ్ ఇండియా లిమిటెడ్ వారు శనివారంఉపకార వేతనాలను పంపిణీ చేశారు.మొత్తం పదిమందికి గాను ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున రూ.25,000 ఉపకార వేతనాలను రీజనల్ మేనేజర్ వరప్రసాద్‌రావు,శ్రీభీమ ట్రేడర్స్ అధినేత పెద్దలింగారెడ్డిగారి కృష్ణారెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు.విద్యార్థులు భవిష్యత్‌లో మంచిచదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరాలని వారు ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఏఎస్ఎం వేణుగోపాల్‌రెడ్డి,సేల్స్ ఆఫీసర్ రఘు,హెచ్ఎం శ్రీనివాసులు కంపెనీ సిబ్బంది వి.రవికుమార్, ఎం.రవికుమార్,హుసేన్,బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణి



**నందికొట్కూరు,ఆగస్టు 24,ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ప్రిన్సిపాల్ షేక్షావలి బ్యాగులను పంపిణి చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం, కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వన్నూరు వలి, సురేష్‌బాబు, నరేంద్ర, హేమలత, ప్రసాద్, సుజాత, ఫిజికల్ డైరెక్టర్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కీర్తి అనే విద్యార్థిని ఆత్మహత్యయత్నంపై సమగ్ర విచారణ జరిపించండి

**కర్నూలు విద్య, ఆగస్టు 24, ప్రభాతవార్త:**
కర్నూలు నగరంలోని సెయింట్ జోసఫ్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న వీకర్ సెక్షన్ కాలనీకి చెందినటువంటి ఆశపోగు కీర్తి అనే విద్యార్థిని మూడవ అంతస్థుపై నుంచి కిందకు దూకి ఆత్మహత్యయత్నం చేసిందని ఇది చాల బాధకరమని జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా



అధ్యక్షులు సోమన్న ఆర్ఐఓ కార్యాలయంలో ఏఓకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు విద్యార్థుల ఆత్మహత్యప్రయత్నాలు ఎక్కువ అవుతున్నాయని ఇది బాధకరమైనటువంటి విషయమన్నారు. వీటన్నింటిని పట్టించుకోకుండా జిల్లా విద్యాశాఖాధికారులు యాజమాన్యలకే వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా సెలవుదినాల్లో కళాశాలలు నడుపుతూ వేలకు వేల ఫీజులు వసూలు చేస్తున్న సెయింట్ జోసఫ్ కళాశాలలపై సమగ్ర విచారణ చేయించాలన్నారు. ఈఆత్మహత్యయత్నంపై విచారణ జరిపించి విలేఖరుల సమావేశంలో విద్యార్థిని వద్ద కాపీలు దొరికాయని మందలించామని చెబుతూ విద్యార్థినిపై నిందలు వేసినటువంటి కరస్పాండెంట్‌పై కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి అశోక్ నగర నాయకులు అభి, వర్ధన్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల్లో ఎఫ్ఆర్ హైస్కూల్ విద్యార్థిని ప్రతిభ

**దేవనకొండ,ఆగస్టు 24,ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన దేవనకొండ రెయిన్‌బో స్కూల్‌లో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఎఫ్ఆర్ హైస్కూల్ విద్యార్థిని అయేషా మండల మొదటి విజేతగా నిలిచినట్లు కరస్పాండెంట్ రఘునాథ్



శనివారం తెలిపారు.ఆర్ఎం రాజేశ్వరి ట్రస్ట్‌వారు నిర్వహించిన క్విజ్ పోటీల్లో ఎఫ్ఆర్,రెయిన్‌బో,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.గెలుపొందిన విద్యార్థులకు వైసిపి నాయకులు ప్రభాకర్‌రెడ్డి రెయిన్‌బో స్కూల్ కరస్పాండెంట్ అల్లీపీరా చేతులమీదుగా బహుమతులు అందజేశారు.ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఎఫ్ఆర్ హైస్కూల్ కరస్పాండెంట్,హెచ్ఎం ఉచ్చీరప్ప అభినందనలు తెలిపారు.

**MUNICIPAL OFFICE, ADONI.**

**EOI No.08/ADN/Mplty/2024-25** **Date :21-08- 2024.**

**NOTICE INVITING EXPRESSION OF INTEREST**

Expression of Interest (E.O.I) is invited for preparation of D.P.Rs for Water Supply Improvement schemes and Sewerage Scheme under Atal mission for rejuvenation and Urban transformation 2.00 (AMRUT 2.0) Tranche – 2 Water Supply in Adoni Municipality".

The interested Consultants may furnish necessary documents along with financial offer in terms of Percentage on the value of finalized project cost with proof of Registration of Firm, GST and Experience along with Demand Draft Rs. 20,000/- in favour of Commissioner, Adoni Municipality so as to reach on or before 5.00 PM on 29-08-2024. For further details contact Cell 9849906650.

All rights to cancel, reject or postpone and to fix up any Special Conditions for the above work on Administrative grounds are reserves with the Commissioner.

Commissioner,
Adoni Municipality.

# వైద్యసిబ్బంది నిర్లక్ష్యంతో శిశువు మృతి

- ప్రసవ సమయంలో బాధపెట్టారని బాధిత మహిళ సునీత ఆరోపణ
- వేరే ఆసుపత్రికి పోతామన్న నిరాకరించిన వైద్యసిబ్బంది
- ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఎదుట ఆందోళన చేపట్టిన బాధితులు
- ఎస్ఐ రాకతో విరమించిన ఆందోళన

**పాములపాడు, ఆగష్టు 24, ప్రభాతవార్తః** శిశువు మరణానికి వైద్యసిబ్బంది నిర్లక్ష్యమే కారణమంటూ బాధిత మహిళా సునీత బంధువులు పాములపాడు ఆరోగ్యకేంద్రం వద్ద శనివారం ఆందోళన చేపట్టారు. పాములపాడుకు చెందిన గర్భిణి సునీత మాట్లాడుతూ ఈనెల 22వ తేది గురువారం రాత్రి 9 గంటల సమయం లో ప్రసవం కోసం ఆసుపత్రికి వెళ్లామని తెలిపారు. తెల్ల వారుజామున 2.30 గంటలకు మగ బిడ్డకు జన్మనిచ్చామని స్టాఫ్ నర్సు సౌజన్య నిర్లక్ష్యంతో శిశువు మృతిచెందాడని ఆరోపించారు. ప్రసవం సమయంలో నేను ఇతర ఆసుపత్రికి వెళ్తానని చెప్పినా వినిపించుకోలేదని నన్నే కొట్టి, తిట్టారని వాపోయింది. నా బిడ్డ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న సమాచారం తెలుసుకున్న ఎస్ఐ సురేష్‌బాబు సంఘటన స్థలానికి చేరుకొని బాధిత మహిళతో వైదా ్యధికారితో చర్చించారు. లిఖితపూర్వకంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని సర్దిచెప్పడంతో బాధితులు ఆందోళన విరమించారు. కాగ వైద్యాధికారి నాగలక్ష్మీదేవి, స్టాఫ్ నర్సు సౌజన్యలు జరిగిన విషయాన్ని బాధిత కుటుంబానికి వివరించే ప్రయత్నం చేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు, మాలమహానాడు నాయకులు అంకన్న నాగరాజు, అబ్రహాంలు రాతపూర్వకంగా వైద్యాధికారి నాగలక్ష్మీదేవికి ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారు.

**ఊపిరితీసుకోకపోవడంతో శిశువు మృతి - డా.నాగలక్ష్మీదేవిః** శిశువు గర్భంలో ఉన్నప్పుడు గుండె బాగానే కొట్టుకుందని గర్భిణి సునీతకు నొప్పులు బాగవస్తుండడంతో సెలెన్ బాటిల్‌కూడ పెట్టలేదు. ప్రసవించిన తరువాత శిశువు సాధారణ బరువు 2.08 కేజిలపైబడి ఉండాలని అయితే 2.02 కేజిలు మాత్రమే శిశువు ఉన్నారని ఊపిరితీసుకోలేక మృతిచెందాడని వివరించారు.

**వైద్యాధికారి పర్యవేక్షణలో ప్రసవాలు జరగాలి - నాగరాజుః**



పాములపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యులు ఎందుకు అందుబాటులో ఉండడం లేదు. ప్రసవాలు వైద్యుల పర్యవేక్షణలో ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. ఇక్కడ ఇద్దరు వైద్యులు ఉన్నప్పటికి రాత్రి సమయంలో ఎందుకు విధులు నిర్వహించడం లేదు. ఈవిషయంపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు.



# కర్నూలు దశ దిశ మారబోతుంది-ఎంపీ నాగరాజు



**గోనెగండ్ల ఆగస్టు 24 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ పాలనలో కర్నూలు జిల్లా దశ దిశ మారబోతుందని కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాడు నాగరాజు అన్నారు. శనివారం గోనెగండ్ల మండల పరిధిలోని గాజులదిన్నె ప్రాజెక్టును స ందర్శించారు. ప్రాజెక్టులో ఎంత నీరు ఉంది, ప్రాజెక్టు కెపాసిటీ ఎంతని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రాజెక్టు కింద ఎంత భూమి సాగు అవుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక ఏర్పాటు చేసుకొని తగు చర్యలు తీసుకుంటామన్నారు. కర్నూలు జిల్లా జిల్లాలో 4.5 టిఎంసీల కెపాసిటీ ఉన్న ఏకైక ప్రాజెక్టు గాజులదిన్నె ప్రాజెక్టు అన్నారు. అందుచేత ప్రాజెక్టును భద్రంగా చూసుకోవాలని ఆయన అన్నారు. అలాగే వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ ప్రాజెక్టును ఏర్పాటు చేసుకుంటే కర్నూలు జిల్లా శశశ్యామలంగా మారుతుందని ఆయన తెలిపారు. గాజులదిన్నె ప్రాజెక్టు 90 శాతం పనులు పూర్తి అయినవి అన్నారు. మిగత 10శాతం పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ శైలేశ్వర్, డీఈ విజయ్‌కుమార్, ఏఈ మహమ్మద్ అలీ, టీడీపీ నాయకులు తెలుగుయువత జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రామకృష్ణ, మాజీ ఎంపీపీ హనుమంతు, పిల్లిగుండ్ల జయరాముడు, నాగన్న, కృష్ణ, దరగల మాబు, శ్రీనివాసుల నాయుడు, కౌలుట్లయ్యనాయుడు, బుడ్డప్ప, రాఘవేంద్ర. ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లకు రూరల్ సి.ఐ. కౌన్సిలింగ్



**నందికొట్కూరు, ఆగష్టు 24, ప్రభాతవార్త :** సర్కిల్ పరిధిలోని దాదాపు 50 మంది రౌడీషీటర్లకు రూరల్ సి.ఐ. టి.సుబ్రమణ్యం స్తానిక పోలీసు స్టేషన్ ఆవరణంలో శనివారం కౌన్సి లింగ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా సి.ఐ.మాట్లాడుతు చట్ట విరుద్దంగా గ్రామాలలో ఎలాంటి గొడవలు సృష్టించిన, అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడిన, ప్రశాంతతకు భంగం కలిగించిన కఠిన చర్యలు తప్పవని, అందరితో కలిసి మెలిసి సత్ప్రవర్తనలతో మెలగాలని అలా కాకుండా నిభంధనలకు విరుద్దంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు, పోలీసులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం అధికారులు నివేదికలు తయారు చేయాలి

- సి.యం. డిప్యూటి సి.యం. పోటోలు పెట్టలేదని బాయ్‌కాట్



**పత్తికొండ, ఆగష్టు 24, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఎం.పి.టి.సి. సర్పంచ్‌ల ద్వారా నివేదికలు తయారు చేసి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళాని పత్తికొండ ఎం.పి.పి. నారాయణదాసు తెలిపారు. శనివారం ఎం.పి.పి. నారాయణదాసు అధ్యక్షతన మండ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా ఎం.పి.పి.మాట్లాడుతు అధిక వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు త్వరగా నష్టపరిహారం అంధించే విధంగా వ్యవసాయశాఖ అధికారులు రైతు నష్టపోకుండా నివేదికలు పంపాలన్నారు. అగ్రికల్చర్ ఏవో మాట్లాడుతు చిన్నహుల్లి, జూటురు పరిధిలో అధిక వర్షం వల్ల పంటలు దెబ్బతిన్నాయని జాయింట్ కలెక్టర్ నవ్య కూడా పర్యటించారని నివేదక తయారు చేయడమైందన్నారు. పెద్దహుల్లి సర్పంచ్ కోలంట్ల విజయలక్ష్మి మాట్లాడుతు మా గ్రామంలో అంగన్వాడీ సెంటర్ గురించి ప్రతిపాదనలు పెట్టిన పట్టించుకోవడంలేదని ఇలా అయితే అంగన్వాడీ ఎలా కొనసాగుతుందన్నారు. దీనిపై ఐసిడిఎస్ అధికారులు స్పందిస్తూ కొత్తగా ఇక్కడ నియామకం అయ్యామని త్వరలోనే పరిశీలించి నివేదికను ఇస్తామని తెలిపారు. సర్వసభ్య సమావేశానికి తహసిల్దార్, వెలుగు కార్యాలయం నుండి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి గైర్హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి.లు హోసూర్ నెట్టెకల్, దూదెకొండ ఈరన్న, నీకంఠం, పశువైద్యాధికారి డా.లక్ష్మన్న, ఏపిఓ వెంకటరాముడు, విధ్యుత్ ఏ.ఇ.నారాయణస్వామినాయక్, పశు వైద్యాశాఖ డా.లక్ష్మన్న, పంచాయితీ కార్యదర్శి మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

**టి.డి.పి.నాయకులు బాయ్‌కాట్:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 70 రోజులు దాటుతున్న ఇంకా కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, డిప్యూటి సి.యం. పవన్ కళ్యాణ్ పోటోలు పెట్టలేదని నిరసిస్తూ పుచ్చకలమాడ చక్రాలరాజు, చంద్రన్న సర్వసభ్య సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారు.

# కొలనుభారతి క్షేత్రంలో సామూహిక అక్షరాభ్యాసాలు



**కొత్తపల్లి, ఆగష్టు 24, ప్రభాతవార్తః** రాష్ట్రంలో ఏకైక సరస్వతి ఆలయంగా పేరుగాంచిన కొలనుభారతి క్షేత్రంలో శ్రావణ శనివారం సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు కొలనుభారతి అమ్మవారికి ప్రతే ్యక పూజలు నిర్వహించారు. అమ్మవారికి చారఘోసిని నది జలాలతో జలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని ప్రతే ్యకంగా అలంకరించారు. భక్తుల సుదూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకొని కాయకర్పూరం సమరి ్పంచి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సప్తశివాలయాలను దర్శించుకొని చిన్నారులకు వారి తల్లిదండ్రులు ఆలయ అర్చకుల సమక్షంలో బిజాక్షారాలు దిద్దించి 30 మంది చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.

# ఎస్సీ బాలురవసతిగృహాన్ని తనిఖీ చేసిన తహశీల్దార్



**వెల్దుర్తి, ఆగస్టు24 , ప్రభాతవార్త** స్థానిక ఎస్సీ బాలురవసతిగృహాన్ని శనివారం మండల తహశీల్దార్ చంద్రశేఖర్‌వర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వసతిగృహంలోని వంటగది, స్టోర్‌రూమ్, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న మౌలికవసతులను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే వసతి సౌకర్యాలను సద్విని యోగం చేసుకోవాలన్నారు. బాగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మస్తాన్, హెచ్‌డబ్ల్యూఓ ఉస్మాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలిక వంతెన ఏర్పాటుకు చర్యలు ; ఆర్డీఓ



**హాలహర్వి, ఆగస్టు24, ప్రభాతవార్త;** హాలహర్వి మండలంలోని గత ఐదు రోజులుగా భారీ వర్షాలు కురవడంతో హాలహర్వి నుంచి చింతకుంట మీదుగా బళ్లారికి వెళ్లే జాతీయ రహదారిపై వంతెన కోతకు గురయ్యింది. విషయం తెలుసుకున్న ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి శుక్రవారం సంఘటన స్థలానికి చేరుకుని కోతకు గురైన వంతెనను పరిశీలించారు. ప్రయాణికుల ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి శనివారం చింతకుంట, మెదేహాల్ గ్రామాల వద్ద కోతకు గురైన వంతెనను పరిశీలించారు. ప్రజలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంతెనలు కోతకు గురికావడంతో చింతకుంట, బళ్లారికి రాకపోకలు నిలిచిపోయాయని ఆమె తెలిపారు. ప్రయాణికులు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆర్అండ్‌బి అధికారులతో మాట్లాడి తాత్కాలిక వంతెన ఏర్పాటు చేసి రాకపోకలు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే భారీ వర్షాలకు మండలంలోని పంట పొలాలు మునిగిపోయి రైతులకు నష్టం జరిగిందన్నారు. పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈమె వెంట తహసీల్దార్ నజీమాబాను, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మి, వీఆర్వోలు లింగప్ప, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొలం తగాదా విషయంలో మూకుమ్మడిగా దాడి..

- తీవ్రంగా గాయపడిన బాధితుడు చంద్ర - పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



**ఆదోనిలీగల్, ఆగస్టు24, ప్రభాతవార్త;** ఆదోని డివిజన్ పరిదిలోని కౌతాళం మండలం పొదలకుంట గ్రామానికి చెందిన బోయ చంద్ర అనేవ్యక్తిపై మదిరే గ్రామానికి చెందిన యంకప్ప, వెంకటేష్, బుడుదొడ్డి, సిద్ధప్ప, తిమ్మప్ప అనే వారు దాడి చేసినట్లు బాధితుడు చంద్ర తెలిపారు. పొలం తగాదా విషయమై పొదలకుంట కెనాల్ వద్ద కూర్చొన్న తనపై తండ్రి యంకప్ప అతడి కుమారులు నలుగురు కలిసి దాడి చేశారని వాపోయాడు. గొడవ సందర్భంగా అక్కడ ఉన్న ఇటుకతో బుడుదొడ్డి తన మొహంపై కొట్టడంతో దవడ భాగాన లోపల ఎముకలు క్రాక్ అయ్యాయని చంద్ర తెలిపాడు. జరిగిన విషయంపై కౌతాళం పోలీసులకు ఫిర్యాదు చేయడంజరిగిందని చంద్ర తరపు బంధువులు తెలిపారు. దాడికి పాల్పడిన ఐదుగురిని అరెస్టు చేయాలని బాధితుడి బంధువులు వెంకోబ, బసవరాజు, వీరేష్‌లు కోరారు.

# మద్దిలేటయ్యకు రూ.5.37లక్షల ఆదాయం

- కేజి వెండి ముఖ తొడుగు, గద సమర్పణ





**బేతంచెర్ల, ఆగస్టు24, ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహ స్వామి ఆలయానికి శనివారం రూ.5,37,944ల ఆదాయం చేకూరినట్లు ఈవో రామాంజనేయులు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో స్వామివారి ఆలయ పరిసరాలన్ని జనసందోహంగా మారాయి. వివిధ రూపాల్లో భక్తులు స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. ఇందులో భాగంగా నంద్యాల మండలం పెద్దకొట్టాల గ్రామానికి చెందిన పట్నం వెంకటసుబ్బయ్య అనే భక్తుడు కేజి వెండితో తయారు చేయించిన స్వామి వారి ముఖ తొడుగును సమర్పించారు. అలాగే తాడిపత్రికి చెందిన వంకదారి చిన్న మద్దిలేటయ్య 578 గ్రాముల వెండితో తయారుచేసిన గదను స్వామి వారికి సమర్పించినట్లు ఈవో తెలిపారు. టిక్కెట్లు, లడ్డూ ప్రసాదాల విక్రయాలు, వివిధ సేవా టిక్కెట్లు, వసతి గదుల అద్దెలు, విరాళాల ద్వారా పై మొత్తం చేకూరినట్లు ఈవో తెలిపారు. పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు.

# పత్తికొండ డియస్పీగా భాధ్యతలు చేపట్టిన వెంకటరామయ్య



**పత్తికొండ, ఆగష్టు 24, ప్రభాతవార్త:** పత్తికొండ నూతన డిఎస్పీగా వెంకటరామయ్య శనివారం పదవి భాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భంగా పలువురు కలిసి పూలమాలలు వేసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర వర్కింగ్ ప్రశిడెంట్ బొందిమడుగుల రమేష్ మాదిగ, వడ్డే రంగస్వామి, తెలుగు శ్రీరాములు పాల్గొన్నారు.

# పిల్లి కరిస్తే చాలా ప్రమాదం..

- ఇంజెక్షన్ తప్పనిసరిగా తెలుసుకోవాల్సిందే...
- పిల్లి కదా కరిచిందని నిర్లక్ష్యం చేయొద్దు...
- మండల వైద్యురాలు ముల్లాజాబిన్



**గడివేముల, ఆగస్టు24, ప్రభాతవార్త;** పిల్లి కదా కరిచింది అని నిర్లక్ష్యంగా ఉండొద్దని గడివేముల మండల వైద్యురాలు ముల్లా జాబిన్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆమె మాట్లాడుతూ పెంపుడు జంతువులు (కుక్క, పిల్లి), ఎలుక, కోతి లాంటివి కరిచినా వెంటనే గాయాన్ని యాంటిబయాటిక్ ద్రవం లేదా సబ్బుతోనైనా గోరువెచ్చని నీటితో బాగా రుద్ది శుభ్రంగా కడగాలన్నారు. తర్వాత వెంటనే సమీప ఆస్పత్రికి వెళ్లి నెలరోజుల్లో నాలుగు రేబిస్ ఇంజెక్షన్‌లు లేదా మూడు డోస్‌ల ఇంజెక్షన్‌లను వేయించుకోవాలన్నారు. అప్పుడే రేబిస్ నుంచి తప్పించుకోవచ్చన్నారు. పిల్లి, కుక్క, ఎలుక, కోతి వంటి జంతువుల కాట్లపై నిర్లక్ష్యం వద్దని ప్రజలకు సూచించారు. పెంపుడు జంతువైనా చాలా వరకు వీధుల్లో ఉండే ఇతర పిల్లులతో గొడవ పడుతుంటాయని, అలా ఇన్‌ఫెక్షన్లకు గురైన పిల్లులు మనుషులను కొరికితే వారికి ర్యాబిస్ సోకే ప్రమాదం ఉందని యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ సీడీసీ చెప్పిన దానిని బట్టి కుక్కలతో పాటు కోతి పిల్లిలలోనూ ర్యాబిస్ వైరస ఉంటుందన్నారు. మండల కేంద్రమైన గడివేముల పీహెచ్‌సీలో ర్యాబిస్ టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.



# కొలతల ప్రకారమే హైవే పనులు



**పాములపాడు, ఆగష్టు 24, ప్రభాతవార్తః** జాతీయ రహదారి నిర్మాణ పనులు నిర్ధిష్ట కొలతల ప్రకారమే జరుగుతాయని తహశీల్దార్ సుభద్రమ్మ తెలిపారు. శనివారం మండలంలోని రుద్రవరం గ్రామంలో జాతీయ రహదారిలో భాగంగా తహశీల్దార్ ఎస్ఐ సురేష్‌బాబు ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. మండల సర్వేయర్ భాస్కర్ కొలతలు వేశారు. గ్రామానికిచెందిన నాగేశ్వర్‌రావు కుటుంబ సభ్యులు 12 సెంట్ల స ్థలంలో 5 సెంట్ల స్థలం రహదారి నిర్మాణ పనుల్లో సేకరించారు. కాగ ఐదు మీటర్లు అధికంగా స్థలంలో పనులుచేపట్టేందుకు హైవే అధికారులు రావడంతో అడ్డుకున్నట్లు తెలిపారు. తిరిగి సర్వే చేసి అధికారులు కొలతలు వేయడంతో గ్రామస్థులకు న్యాయం జరగడంపై హర్షం వ్యక్త ం చేశారు.

# చిట్యాలలో వైభవంగా చెన్నకేశవులస్వామి కల్యాణవేడుకలు



**క్రిష్ణగిరి, ఆగస్టు24, ప్రభాతవార్త :** మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో శనివారం రోజు చెన్నకేశవస్వామి వారికి వైభవంగా కల్యాణవేడుకలు జరిపించారు. నూతనంగా ఉత్స వ మూర్తుల విగ్రహాలు చేయించారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామ పెద్దలు, గ్రామప్రజల సహాకారంతో అందరు కలిసి నూతన ఉత్స వ విగ్రహాలు చేయించి కల్యాణవేడుకలు వేదపండితులు మంత్రోచ్చరణ మధ్యలో వైభవంగా జరిపించారు. ఈ వేడుకలకు పిల్లలు, పెద్దలు, స్త్రీలు అందరు పాల్గొన్నారు

# వినియోగదారులకు ఉచితంగా ఇసుక

అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా : జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా



**నంద్యాల, ఆగష్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉఉచిత ఇసుక పంపిణి ప్రక్రియలో భాగంగా అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి నియంత్రణలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంభంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఈడియో కాన్ఫరెన్స్ లో హాలులో ఉచిత ఇసుక ఇధాన పటిష్ట అమలుపై జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ తో కలిసి జిల్లా స్థాయి స్టాండ్ కమిటీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమలు చేస్తోందని, నంద్యాఅల జిల్లాలో ఇసుక నిల్వాలు, స్టాక్ పాయింట్‌లు లేని కారణంగా సమీప జిల్లాలైన కర్నూలు జిల్లాలోని సి.బెళగల్ మండలంలోని సుంకేసుల బ్యారేజ్, కడప జిల్లాలోని కొండాపురంలలో నిల ఉన్న స్టాక్ పాయింట్‌ల నుండి లోడింగ్ రవాణా చార్జీలతో వినియోదారులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. స్టాక్ పాయింట్‌ల నుండి ఇసుక రవాణా చేసుకునేందుకు 123(ఆరు టైర్లు, 10 టైర్లు) వాహానాలను రిజిస్ట్రేషన్ చేసుకున్నారని...రవాణా చార్జీల భారాన్ని నెగోషియేట్ చేసి తగ్గించి ప్రజలలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రవాణా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉచిత ఇసుక సరఫరా సంభంధిత అంశాలకు సంభంధించి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెం.08514-242011 కు కాల్ చేసి సమాచారాన్ని స్వీకరించ వచ్చునని అలాగే ఈ-మెయిల్ కూడా ఫిర్యాదు చేయవచ్చునని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని కొలిమిగుండ్ల, బేతంచెర్ల, డోన్ చెక్ పోష్టుతలతో పాటు పోలీసు శాఖ ఆధ్వర్యంఓ చాగలమర్రి, బ్రాహ్మణకొట్కూరు లలో చెక్ పోష్టులు ఏర్పాటు చేశామని అక్రమ ఇసుక రవాణాపై 24 గంటలు పాటు నిరంతరంగా ప్రత్యేక నిఘా ఉంచి నియంత్రణలోకి తీసుకురావాలని, ఒక్కోక్క నిఘా బృందంలో 13 మంది అధికారులు పని చేస్తున్నారన్నారు. ఉచిత ఇసుక విధానంపై కమిటీ సభ్యులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పనటికప్పుడు వివరాలు తెలియజేయడంతో పాటు ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల జిల్లా కేంద్రంలలో కూడా స్టాక్ యార్డు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్టాక్ పాయింట్ వద్ద వినియోగదారుడు ఆధార్ కార్డు, మొబై నెంబర్లతో వెళ్ళి ఇసుక త్రవ్వటానికి లోడింగ్‌కు ప్రతి మెట్రిక్ టన్నుకు రూ.335లు ప్రకారం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రతి వినియోగదారునికి 20 మెట్రిక్ టన్నుల వరకు ఇసుక తీసుకోవచ్చునన్నారు. డిజిఎం పోర్టల్‌లో లాగిన్ అయితే స్టాక్ పాయింట్‌లలో ఉన్న ఇసుక విలువల వివరాలు తెలుస్తాయన్నారు. జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతు చాగలమర్రి బ్రాహ్మణకొట్కూరు, కొలిమిగుండ్లలో ఇంటిగ్రేటెడ్ చెక్ పోష్టులు ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాకు చర్యలు తీసుకుంటామన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతు జిల్లాలో ఇసుక రవాణాకు సంభంధించి అధిక సంఖ్యలో వాహానాలకు రిజిస్ట్రేషన్ చేయించాలని రవాణా అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్ధారించిన రేటుకు మించి రవాణా చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆర్.డబ్ల్యూఎస్ ఎస్సీ మనోహార్, డిపిఓ మంజులవాణి, గ్రౌండ్ వాటర్ డిడి రఘురాం తదితరులు పాల్గొన్నారు.